పారా లీగల్ వాలంటీర్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలాల నుంచి పారా లీగల్ వాలంటీర్లుగా ఏడాది కాలంపాటు ప్రజలకు సేవలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఛైర్మన్, 12వ అదనపు జిల్లా జడ్జి ఎ.వాసంతి గురువారం ప్రకటనలో తెలిపారు. పారా లీగల్ వాలంటీర్ అందించేందుకు పదో తరగతి ఉత్తీర్ణులై 18 ఏళ్ల వయసు నిండినవారై ఉండాలన్నారు. జూన్ నెల 20వ తేదీలోపు మండలం న్యాయ సేవాధికార కమిటీ పిఠాపురంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. సమాజం పట్ల అవగాహన ఉండి, ప్రజలకు సేవ చేయాలన్నా ఆలోచన, సేవా దృక్పథం కలిగిన వారు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చాప కింద నీరులా బెట్టింగ్

- క్రికెట్ నుంచి రాజకీయాలకు
- పోలింగ్ శాతం పెరగటంతో ఉత్కంఠ
- రంగంలోకి బెట్టింగ్ మాఫియా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో పొలిటికల్ బెట్టింగ్ జోరు ఊపందుకుంది. ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఘట్టం ముగిసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ శాతం పెరగడంతో ఓటరు నాడి అంచనా వేయడం కష్టతరంగా మారింది. అయితే పోలింగ్‌కు ఫలితాలకు మధ్య మూడు వారాల వ్యవధి ఉండటంతో పందెం రాయుళ్లకు వరంలా మారింది. సాధారణ ప్రజల్లో సైతం గెలుపోటములపై చర్చ నడుస్తోంది. ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు అంటూ స్నేహితులు, బంధువులు, సహోద్యోగులు ఫోన్లు చేసి ఆరా తీస్తున్నారు. గత ఎన్నికలతో పోల్చి ప్రస్తుత పోలింగ్ సరళి ఎవరికి అనుకూలంగా ఉంటుందో విశ్లేషిస్తున్నారు. దీంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములపై బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ కేవలం క్రికెట్ మ్యాచ్‌లకు పరిమితమైన బెట్టింగ్ కల్చర్ ఇపుడు రాజకీయాల్లోకి కూడా వచ్చింది.

ఉమ్మడి జిల్లా కేంద్రాలు, పిఠాపురంపై జోరు

ఉమ్మడి జిల్లా కేంద్రాలైన కాకినాడ, తూర్పు గోదావరి, అమలాపురం నియోజకవర్గాలతో ఆపటు పిఠాపురం నియోజకవర్గం గెలుపుపై జోరుగా పందేలు జరుగుతున్నాయి. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకూ జరుగుతున్న ఈ బెట్టింగ్ ఒకటికి నాలుగు వంతులు చొప్పున బెట్టింగ్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. మూడు పార్లమెంటు స్థానాలతో పాటు ఇతర అసెంబ్లీ సెగ్మెంట్‌లలో అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా అన్నట్టు పోటీ నెలకొంది. ఫలితాలపై జనాలకు ఉన్న ఆసక్తికి తమ పార్టీల గెలుపుపై అభిమానులకు, యువకులకు ఉన్న విశ్వాసానికి ఈ పందేలు నిదర్శనంగా మారాయి. కొంత మంది భూములకు మరికొంత మంది లక్షల్లో పందేలు కడుతున్నారు. మా పార్టీ అధికారంలోకి వస్తుందని ఒకరంటే కాదు మా పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని మరో పార్టీ అభిమానులు సవాల్ విసురుతున్నారు. ఇలా పరస్పరం పందేలు కాసుకుంటున్నారు.

క్రికెట్ నుంచి పాలిటిక్స్‌కు

క్రికెట్ నుంచి పాలిటిక్స్‌కు బెట్టింగ్ జోరు విస్తరించింది. క్రికెట్‌లో ఎవరు టాస్ గెలుస్తారో నుంచి ఏ బాల్‌కు సిక్స్ ఫోర్ కొడతారో అనే అంశాలపై బెట్టింగ్ కాస్తారు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి మొదలై ఇప్పటి వరకూ అభ్యర్థుల గెలుపోటములు, వారికి వచ్చే మెజారిటీ ఓట్లపై బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫలానా నాయకుడే గెలుస్తాడు, భారీ మెజారిటీ వస్తుందనే దానిపై బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. కొందరు బెట్టింగ్‌లు రూ.లక్షల్లో కాయగా మరికొందరు ఫలితం వెలువడిన తర్వాత ఓడిపోయిన వారు పార్టీ ఇవ్వాలనే షరతుల కూడా పెట్టుకుంటున్నారు. మరికొందరు బాండ్ పేపర్ల మీద అగ్రిమెంట్‌లు రాయించుకోవటం విస్మయానికి గురి చేస్తోంది.

ఎవరికి వారే సొంత సర్వేలు

జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకులు అనుయాయులతో పాటు ప్రైవేట్ సంస్థలతో సొంత బృందాలతో సర్వేలు చేయిస్తున్నారు. పోలింగ్ రోజున కేంద్రాల నుంచి ఓటు హక్కు వినియోగించుకుని బయటకు వచ్చే వారితో మాట్లాడి నాడి తెలుసుకునే ప్రయత్నాలు చేశారు. మహిళలు, వృద్ధులు, యువత నుంచి అభిప్రాయాలను తీసుకుంటున్నారు. ప్రధానంగా ఆయా నియోజకవర్గాల్లో గెలుపోటములు ప్రభావితం చేసే సామాజికవర్గాల వారీగా ఎవరు ఏ పార్టీకి మొగ్గు చూపారనేది అంచనా వేస్తున్నారు. 2019 ఎన్నికల గణాంకాలు పోలింగ్ శాతం, 2024లో నమోదైన పోలింగ్ శాతంతో పోల్చి అంచనాలు వేస్తున్నారు.

సిసి టివి కెమేరాల డిస్‌ప్లే స్క్రీన్లు ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు వీలుగా జెఎన్‌టియులో సిసిటివి కెమెరాల డిస్‌ప్లే స్క్రీన్లును ఏర్పాటు చేయడం జరిగిందనికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ తెలిపారు. సాధారణ ఎన్నికలు -2024కు సంబంధించి కాకినాడ జెఎన్‌టియులో భద్రపరిచిన ఇవిఎంల స్ట్రాంగ్ రూములను గురువారం ఎన్నికల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. జెఎన్‌టియు క్యాంటీన్ పైన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలచే గుర్తింపు పొందిన ఏజెంట్లు స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల స్క్రీన్, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్ మీటింగ్ హాలులో వివిధ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించి, స్ట్రాంగ్ రూములు వద్ద నిర్వర్తించవలసిన విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ స్థానాలకు చెందిన ఇవిఎంలను జెఎన్‌టియులోని వివిధ బ్లాకుల్లో సిద్ధం చేసి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలచే గుర్తింపు పొందిన ఏజెంట్లు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పరిశీలించేందుకు వీలుగా జెఎన్‌టియు క్యాంటిన్ పైన సిసిటివి కెమెరాల డిస్ ప్లే స్క్రీన్‌లను ఏర్పాటు చేసామన్నారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర విధులు నిర్వర్తించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సిబ్బంది అంతా అప్రమత్తలతో వ్యవహరించి ప్రతి రోజూ ఉదయం స్ట్రాంగ్ రూముల సీల్‌లను తప్పనిసరిగా పరిశీలించాలని, స్ట్రాంగ్ రూముల సందర్శనకు వచ్చిన ప్రతి ఒక్కరి వివరాలు ఎప్పటికప్పుడు లాగ్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతోపాటు వీడియో కెమెరాల్లో చిత్రించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత రిటర్నింగ్, ఇతర అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు.

కథలు చదవడం, చెప్పడంలో శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

స్థానిక మున్సిపల్ సెంటర్ సమీపంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాల యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరం 2వ రోజు గురువారం విద్యార్థులకు కథలు చదవడం, కథలు చెప్పడంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పిల్లలలో పుస్తక పఠనం ప్రోత్సహించాలన్నారు. కథలు చదవటం ద్వారా, వినడం ద్వారా, కథలు చెప్పడం ద్వారా మానవ సంబంధాలపై సామాజిక అవగాహన పెరుగుతుందన్నారు. అనంతరం ఆయన పిల్లలతో కథలు చదివించడం, చదివిన కథలు చెప్పడంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగం బుల్లయ్య, పాఠకులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధి నివారణకు అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని జాతీయ డెంగీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే డెంగీ వ్యాధిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు.

జగ్గంపేటలో...మండలంలోని రాజపూడి, కాట్రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం నిర్వహించారు. రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగీ వ్యాధిపై సిబ్బందికి అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. అలాగే జగ్గంపేట పంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాట్రావులపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో డెంగీ నివారణ దినోత్సవం నిర్వహించి డెంగీ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి వత్సవాయి చినరాజన్నరాజు, హెల్త్ సూపర్‌వైజర్ సత్యన్నారాయణ, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **గండేపల్లిలో..**మన ఇంటి ఆవరణలోనూ మనం నివసించే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం డెంగీ వ్యాధి నివారణ సాధ్యమని వైద్యాధికారి నరేష్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కెవి.నరేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ శర్మ, పిహెచ్ ఎన్.రూతమ్మ, సూపర్‌వైజర్లు ఎ.చెల్లారావు, హెచ్‌వి.ఈశ్వరమ్మ, ఎల్‌టి.నాగార్జున, ఫార్మాసిస్ట్ హిమవతి, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **తాళ్లరేవులో...**రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని డెంగీ వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాడిమొగ పిహెచ్‌సి వైద్యులు భార్గవి, ఈశ్వర్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు.

జగ్గంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య శాఖ సిబ్బంది

సత్యదేవుని కళ్యాణ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 18 వైశాఖ శుద్ధ దశమి శనివారం నుంచి 24 బహుళ పాడ్యం శుక్రవారం వరకు నిర్వహించే ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాలతో పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 18వ తేదీన స్వామిని పెళ్ళికొడుకు అలంకరణతో ఉత్సవాలు ప్రారంభిస్తామని చెప్పారు. 19వ తేదీ రాత్రి 9:30 గంటలకు వార్షిక కళ్యాణ వేదిక వద్ద స్వామి అమ్మ వార్లకు కళ్యాణం ఘట్టం జరుగుతుందన్నారు ఈ ఘట్టాన్ని వీక్షించే భక్తులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, ఎల్ఇడి స్క్రీన్లు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామివారి ముత్యాల తలంబ్రాలు 10 వేల ప్యాకెట్లు రెండు కౌంటర్ల ద్వారా పంపిణీ చేయనున్నామన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కొండపైన కొండ దిగున సంప్రదాయంగా ఉండే వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 22వ తేదీన ప్రత్యేకంగా తయారు చేసిన నలభై అడుగుల టేకు రథంపై స్వామివారిని ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథరాజు, పిఆర్ఒ దామెర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

మత్స్యకారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

-నిషేధ పరిహారం చెల్లించాలి: సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు వీరబాబు

మత్స్యకారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, తక్షణమే వేట నిషేధ పరిహారం అందించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు కాకినాడ ఏటిమొగ రోడ్‌లో కొంత మంది మత్స్యకారులను కలుసుకుని మాట్లాడారు. ఒక ప్రక్క ధరలు విపరీతంగా పెరిగిపోతూ ఉంటే కుటుంబ జీవనం కష్టంగా ఉందని మత్స్యకారులు వాపోయారు. వేట నిషేధం మొదలైన మొదటి వారంలోనే పరిహారం అందించాలని కోరారు. బోటులో పనిచేసే వారందరికీ పరిహారం ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 15న వేట నిషేధం ప్రారంభం అయితే నెల రోజులు గడిచినా పరిహారం ఊసే లేదన్నారు. ఎన్నికల నిబంధనలకు, మత్స్యకారుల పరిహారానికి సంబంధం లేదన్నారు. మత్స్యశాఖ అధికారిని సంప్రదించగా మత్స్యకారుల వివరాల సేకరణకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని చెప్పారని తెలిపారు. 61 రోజుల జీవనానికి కేవలం రూ.10 వేలు ఇస్తారని అదీ కూడా సకాలంలో ఇవ్వకపోవడం దారుణమన్నారు. మత్స్యకారుల ప్రాణాలు పణంగా పెట్టి వృత్తి చేస్తారని, వారి కృషి వల్ల ప్రభుత్వానికి విదేశీ కరెన్సీ కూడా సమకూరుతుందన్నారు. ఇప్పటికనా అధికారులు స్పందించి తక్షణమే మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పెరిగిన ధరలను బట్టి వేట నిషేధ పరిహారం రూ.20 వేల రూపాయల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రహదారుల్లో మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గోతులను పూడ్చుతున్న రమణరాజు

కాకినాడ నగరంలో పలు ప్రధాన రహదారులు శిథిలావస్థకు చేరాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌టిఆర్ బ్రిడ్జిపై ఏర్పడిన గొయ్యిని ఇటుక బెడ్డు వేసి పూడ్చే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి గోతులు కరప రోడ్ వరకు, అన్నమ్మ ఘాటీ, మెయిన్ రోడ్, వార్ఫ్ రోడ్, జన్మభూమి రోడ్ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. టు-టౌన్, సాంబమూర్తి నగర్, జగన్నాధపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిల రోడ్లు శిథిలమయ్యాయని, తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పెద్దాపురప్పాడు విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కరప

పెద్దాపురప్పాడు జడ్‌పి హైస్కూల్ విద్యార్థి ఎపిఆర్‌జెసి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం ఎస్ఎస్.శ్రీనివాస్ తెలిపారు. పెద్దాపురప్పాడుకు చెందిన రెడ్డి గంగారాకేష్ 48వ ర్యాంకు సాధించాడు. ప్రతిభ కనపరిచిన ఆ విద్యార్థిడుని విద్యా కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కరపలో సమ్మర్ క్యాంపు నిర్వహణ

ప్రజాశక్తి - కరప

జనవిజ్ఞాన వేదిక కరప మండ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి వినోదం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా కార్యదర్శి వి.శ్రీరామారావు ఓ ప్రకటనలో తెలిపారు. మే 21 నుంచి 30 వరకు నిర్వహిస్తామన్నారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంపును నిర్వహిస్తామని చెప్పారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. వేసవి వినోద కార్యక్రమం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకూ కరప శివాలయం వీధిలో భవన నిర్మాణ కార్మిక భవనంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపులో ఓరిగామి, డ్రాయింగ్, మట్టితో బొమ్మలు, పాటలు, కథలు, సైన్స్ ప్రయోగాలు, తెలుగు భాషాంశములు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్, గణితంలో మెలకువలు పూర్తిగా ఉచితంగ నేర్పడం జరుగుతుందన్నారు. వివరాల కోసం ఫోన్ నెంబర్లు.99122 65999, 85007 32359, 93814 36567లను సంప్రదించాలని కోరారు.

ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

ప్రజాశక్తి - సామర్లకోట

జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ నివాస్

మండలంలోని ఉండూరు లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో కిండర్ వండర్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జె.నివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్ సుగుణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ వందనా బోప్రా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి మరియు వారిలో నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవడానికి ఇటువంటి క్యాంప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సుగుణా రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ పరుచుకోవాలని, తార్కికశక్తిని, దేహధారు ఢ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత, గాన నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించు కోవడానికి ఈ 'సమ్మర్ క్యాంప్' ఎంతగానే ఉపయోగ పడుతుందని అన్నారు. విద్యార్థులకు సంగీతం, కుకింగ్, పిరమిడ్స్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడిందని ఆమె తెలిపారు. ప్రిన్సిపల్ వందనా బోప్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ప్రారంభం నుంచి ఎంతో ఉత్సాహంగా జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు అన్ని విభాగాలను ఎంతో క్రమ శిక్షణతో నేర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పలు గీతాలను, శ్లోకాలు ఆలపించి, వివిధ రకాల నీత్య ప్రదర్శ నలు చేశారు. విభిన్న రీతులలో పలురకాల పిరమిడ్స్ నిర్మించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్యాంప్‌లో విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు, రూపొం దించిన చిత్రాలు చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చిత్రలేఖనం ద్వారా మానసిక వికాసం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

చిత్రలేఖనం ద్వారా చిన్నారుల్లో మానసిక వికాసం మరింత పెంపొందుతుందని గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 27 మంది విద్యార్థులు హాజరు కాగా చిత్రలేఖనం, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మామిడి రాము, మజ్జి నాగేశ్వరరావు విద్యార్థులకు మెలకువలను వివరించి శిక్షణ ఇచ్చారు.

కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కెవి.సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నెల 15 నుంచి కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జూన్ 1వ తేదీ నుంచి తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

విస్తారంగా కురుస్తున్న వర్షాలు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని, కోటనందూరు మండలాల్లో గురువారం ఉదయం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుని, డి.పోలవరం, అల్లిపూడి, కాకరాపల్లి, నందికొంపు, భీమవరపుకోట, కెఇ.చిన్నయ్యపాలెం, రాపాక గ్రామాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. గత నాలుగు నెలల కాలం నుంచి వర్షాలు కురవక పోవడం వల్ల భూములన్నీ బీటలు వారాయి. మే మొదటి వారం నుంచి వర్షాలు ప్రారంభం అవడంతో మెట్ట ప్రాంత రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పశువులకు పశుగ్రాసము కొరత తీరుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ వర్షాల వల్ల డ్రైనేజీ లేని వీధి రోడ్డులో రోడ్డుపై మురుగునీరు నిలిచిపోవడంతో రోడ్డుపై నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కార్టూ'నిజం'



గెలుపుపై ఎవరి ధీమా వారిది

ప్రజాశక్తి - జగ్గంపేట

ఓటింగ్‌కు వీల్‌చైర్లో తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు(ఫైల్ ఫొటో)

జగ్గంపేట నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో వైసిపి, టిడిపి హోరా హోరీగా పోటీ పడ్డాయి. అక్కడకక్కడా చిన్నపాటి తగాదాలు జరిగినా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అయితే ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు 248 బూత్‌లలో పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం అయినా కొన్ని బూత్‌లలో రాత్రి 11 గంటల వరకూ పోలింగ్ జరిగింది. పోలింగ్‌లో నూతన ఓటర్లు నూతనోత్తేజంతో పాల్గొన్నారు. మహిళలు, వృద్ధులు సైతం పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా జగ్గంపేట నియోజకవర్గంలో పోలింగ్ 83.68 శాతం నమోదు అయ్యింది. పోలింగ్ అధిక శాతం నమోదు కావడంతో ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఓటర్లు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొన్నారని టిడిపి, లేదు లేదు ప్రభుత్వం అమలు చేసేని సంక్షేమ పథకాలను మెచ్చి పెద్దఎత్తున ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొని ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేశారని వైసిపి భావిస్తోంది. ఈ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా ఉన్న తోట నరసింహం, టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

జోరుగా పందేలు

టిడిపి, వైసిపి అభ్యర్థులు ఎవరిమట్టుకు వారు గెలుపుపై ధీమా వ్యక్తం చేయడంతో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య పందేలు జోరందుకున్నాయి. తమ నాయకుడే విజయం సాధిస్తారని ఒకరూ...లేదు లేదు మా నాయకుడితే విజయం అంటూ లక్షల్లో పందేలు కాసుకుంటున్నారు. గెలుపోటములతోపాటు, ఆధిక్యతపైనా పందేలు జరుగుతున్నాయి.

ఓటు హక్కుపై పెరిగిన అవగాహన

గతంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు అంతగా ఆశక్తిని చూపించేవారు కాదు. పొరుగు ప్రాంతాల్లో ఉండే వారు మనం వెళ్ళి ఓటు వేయాలా అనుకునేవారు. కానీ ఈ ఎన్నికలకు రాష్ట్రంలోను, తెలంగాణా లోను, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్నవారు సైతం తమ ప్రాంతాలకు వచ్చి ఓట్లు వేశారు. దూర ప్రాంతాల వారు కూడా వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం వల్లే ఓటింగ్ శాతం పెరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికితోడు పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు తీసుకున్న చర్యలు ఉపకరించడంతో పోలింగ్ శాతం పెరిగిందని అధికారులు వెల్లడించారు.

జూన్ 4న కౌంటింగ్

పోలింగ్ ముగియడంతో ఇవిఎంలను కాకినాడ జెఎన్‌టియులో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. జూన్ 4న జరిగే దేశ వ్యాప్తంగా కౌంటింగ్‌లో భాగంగా జిల్లా కేంద్రంలో జరుగుతుంది.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఈ నెల 13న కడియపులంక నుంచి ఎర్రవరం ఓటేసేందుకు వచ్చి తిరిగి వెళుతుండగా దివాన్ చెరువు వద్ద ఆటో నుంచి జారిపడిన మహిళ గురువారం సాయంత్రం మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి భర్త చిట్టి బోయిన నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన చిట్టిబోయిన సత్య(26) వేసవి సెలవులు కావడంతో తన పిల్లలతో కలిసి కడియపులంక ఇంటి దగ్గర ఉంటుంది. ఈనెల 13న ఓటేసేందుకు ఎర్రవరం వచ్చి ఆటోలో తిరిగి వెళుతుండగా దివాన్ చెరువు వద్ద ఆటో నుంచి జారి పడటంతో తలకి బలమైన గాయాలు అయ్యాయి. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం సాయంత్రం మృతి చెందిందని నాగర్జున తెలిపారు. మృతురాలికి 10, 8, 6 సంవత్సరాల వయస్సు కల్గిన కుమారులు ఉన్నారు.

దాడి కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎన్‌టిఆర్ నగర్‌లో 6 సంవత్సరాల క్రితం ఓ యువకుడిపై దాడి కేసుకు సంబంధించి గురువారం పెద్దాపురం ఎజెఎఫ్‌ఎం కోర్టు జడ్జి జి.బుల్లెమ్మ ఒక్కొక్కరికి 10 నెలలు సాధారణ జైలు, రూ 6 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే 2018 ఆగస్టు ఒకటో తేదీన ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన దార్ల సాయిపై జగ్గంపేటకు చెందిన వజ్రంగి సుమన్, ఆనూరు గ్రామానికి చెందిన ఇంటి వీరవెంకటసాయికిరణ్ నగదు విషయంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అతని కాలు విరిగింది. దీనిపై పెద్దాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ ఎ.కృష్ణభగవాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సిఐ వై.రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో కోర్టు వారికి శిక్ష విధించింది. ప్రాసిక్యూషన్ తరపున డి నాగరాజు వాదించారు.

వైసిపి నాయకులపై కేసుల నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎన్నికల నేపథ్యంలో వల్లూరులో జరిగిన ఘటనపై అంగర పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. అంగర ఎస్ఐ అందే పరదేశి గురువారం తెలిపిన వివరాల ప్రకారం ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఆయన కుమారుడు తోట పృథ్వీరాజ్, నేమాని రాజశేఖర్, చోడే శ్రీకష్ణ, దేవళ్ల రుద్రయ్య చౌదరి, దేవళ్ల రామ లింగ చౌదరి, ముత్యాల సతీష్ కుమార్, మరికొంతమంది కులం పేరుతో దూషించాలంటూ వల్లూరు గ్రామ సర్పంచ్ దాసి మీనా కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అలాగే వేగుళ్ల లీలాకృష్ణపై మారణాయుధాలతో దాడి చేసి హత్యా యత్నం చేశారంటూ లీలాకృష్ణ భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదుపై బుధవారం కేసు నమోదు చేశారు. ఇదిలా వుండగా వల్లూరు సర్పంచ్ దాసి మీనాకుమారి ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు అయిన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులపై డిఎస్‌పి రమణ విచారణ చేపట్టారు. ఈ విచారణలో మండపేట సిఐ శ్రీధర్‌కుమార్, అంగర ఎస్ఐ అందే పరదేశి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని చోడవరం వద్ద గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతిని వయస్సు 45 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండవచ్చునని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో యువకుడు గాయాలపాలయ్యాడు. కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అద్దరి పేటకు చెందిన యువకులు ముత్యం దేవుడు(19) చింతకాయల నాగేంద్ర అనే యువకుడు అద్దరిపేట నుంచి కాకినాడ వెళ్తున్న సందర్భంలో మండలంలోని శ్రీరాంపురం పంచాయతీ పరిధిలోనిమల్లి వారి తోట బీచ్ రోడ్‌లో ఎదురుగా వస్తున్న ఎద్దుని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు యువకులను కాకినాడలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ముత్యం దేవుడు పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు.

జీవ వైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ జె.నివాస్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో శిక్షణా కలెక్టర్ హెచ్ఎస్. భావాన, ఇతర అధికారులతో కలిసి జిల్లాస్థాయి పర్యావరణ పోటీలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న జిల్లా స్థాయి పర్యవరణ పోటిలను పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 4వ తరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జీవవైవిధ్యం వలన లాభాలు అనే విషయంపై వ్యాసరచన, చిత్రలేఖనం, వృక్తత్వ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలు ఈ నెల 19వ తేది ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తారని ఇతర వివరాల కోసం 62811 58344 ఫోన్ నెంబరును సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త కెవికె.మహేశ్వరరావు, ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎస్. సుబ్రహ్మణ్యం, క్లస్టర్ సమన్వయకర్తలు ఎన్.వీరభద్రరావు, విఎస్‌వి.రమణమూర్తి, పి.రవిశంకర్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో గ్రోయన్లు

-ఆందోళనలో మెట్ట ప్రాంత రైతులు

ప్రజాశక్తి - కోటనందూరు

తాండవ రిజర్వాయర్ ఏటిలో శిథిలావ్యవస్థకు చేరుకున్న గ్రోయన్

గ్రోయిన్‌లు శిథిల వ్యవస్థకు చేరుకోవడంతో మెట్ట ప్రాంత రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అల్లిపూడి, కోటనందూరు, కాకరాపల్లి గ్రామాల సమీపంలో తాండవ రిజర్వాయర్ ఏటి కాలం మధ్యలో నిర్మించిన గ్రోయిన్లు పూర్తిగా శిథిలావ్యవస్థకు చేరుకున్నాయి. గత 4 సంవత్సరాలుగా ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారిలో ఎటువంటి స్పందన లేకుండా పోయిందని రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అల్లిపూడి, లక్ష్మీదేవి పేట, కాకరపల్లి, కోటనందూరు, తాటిపాక, బోధవరం గ్రామాల్లో ఖరీఫ్ సాగులో 120 ఎకరాలకు పైగా నీరు అందించాల్సివుంది. గ్రోయిన్లకు మరమ్మతులు చేయకపోవడం వల్ల పంట పొలాలకు చేరవలసిన సాగునీరు వృధాగా సముద్రంలోకి కలిసిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రోయన్లు మరమ్మతులకు చేయడానికి వేసవి కాలమే అనుకూలమైన సమయం అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, అటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఖరీఫ్ వరి పంటలను సాగు చేయడానికి సమయం ఆసన్నమైతున్నప్పటికీ గ్రోయిన్లకు మరమ్మతులు చేయడానికి అవసరమైన ప్రణాళిక నేటికీ రూపొందించలేదని రైతుల చెబుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జులై, ఆగస్టు నెలలో విస్తారంగా వర్షాలు కురిసే సమయంలో సాగునీరు వృధాగా పోకుండా ఆయా గ్రామాల్లోని రైతులందరూ కలిసి శ్రమదానం చేసి గోనిసంచిలో ఇసుక వేసి ఆ బస్తాలతో గట్టు వేయడం జరుగుతుందని స్థానిక రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి శిథిలావ్యవస్థలో ఉన్న గ్రోయిన్లకు మరమ్మతులు చేపట్టి మెట్ట రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు రూ.600 వేతనం పెంచాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మధు

ఉపాధి హామీ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుకుణంగా రూ.600 వేతనం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం కాకినాడ రూరల్ పిఠాపురం, యు.కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ఆయా గ్రామాల్లో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. అలాగే 3 గ్రామ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్రంలో వచ్చే ఇండియా కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రూ.600 వేతనం పెంపుదల చేయాలని కోరారు. నేడు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఈ నేపథ్యంలో పెరిగే ధరలు అనుకూలంగా రూ.600 వేతనం ఇస్తేనే ఉపాధి హామీ కూలి సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కోశాధికారి కె.బోడకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సాకా రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి'

ప్రజాశక్తి - పెద్దాపురం

శిబిరానికి హాజరైన ఎన్‌సిసి విద్యార్థులు

విద్యార్థులు ఎన్‌సిసిలో చేరటం ద్వారా వారిలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందుతుందని 18వ ఆంధ్ర బెటాలియన్ కమాండెంట్ కల్నల్ వివేక్ సావన్ గౌడర్ అన్నారు. స్థానిక నవోదయ విద్యాలయలో ఐడిఎస్‌ఎస్‌సి - 2024కు ఎంపికైన ఎన్‌సిసి క్యాడెట్ల శిక్షణా శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం నవోదయ ప్రిన్సిపల్ ఆర్.కమలం అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరడం ద్వారా విద్యార్థుల్లో జాతీయతా భావం, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు. ఎన్‌సిసిలో చేరిన ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈనెల 24 వరకు జరిగే ఈ శిక్షణా శిబిరంలో క్యాడెట్లకు డ్రిల్లు, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, యోగాతోపాటు ఆర్మీకి సంబంధించిన వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ హేమంత్‌కుమార్, భాస్కర రెడ్డి, కిషోర్, 9 మంది ఎన్‌సిసి అధికారులు, 29 మంది ఆర్మీ అధికారులు పాల్గొంటున్నారన్నారు.

CHANGE OF NAME

I, SATYAM LEELA MAHESWARA RAJU (Old Name), S/o. LAKSHMI NARAYANA, Plot No. 972, Indiramma Colony, Chagallu, Chagallu Mandalam, East Godavari District, Andhra Pradesh-534342. have changing my name from SATYAM LEELA MAHESWARA RAJU(Old Name), to **L MAHESHRAJA SATYAM** (New Name). Hence forth I am being called as **L MAHESHRAJA SATYAM** for all purpose.

ఇవిఎంలకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి - కాకినాడ

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కాకినాడ అర్బన్ ఆర్ఒ

పోలింగ్ అనంతరం ఇవిఎం, వివి ప్యాట్‌లకు పటిష్ట భద్రత కల్పించినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ ఆర్ఒ జె.వెంకటరావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇవిఎం, వివి ప్యాట్ ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను గురువారం సందర్శించారు. ప్రతిరోజు రెండుసార్లు స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించాలన్న ఆదేశాల్లో భాగంగా అక్కడకు వెళ్లిన ఆయన విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు తాళాలు వేసి సీల్ వేసినట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత కొనసాగుతుందని స్పష్టం చేశారు. సెంట్రల్ పారా మిలటరీ బలగాలతో పాటు, రాష్ట్ర పోలీసులు కూడా నిరంతరం స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. అలాగే నిరంతర పర్యవేక్షణకు ఇద్దరు గెజిటెడ్ అధికారులను కూడా నియమించి నట్లు తెలిపారు. ఇవిఎంల భద్రతపై ఎటువంటి అపోహలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

కౌంటింగ్‌కు 14 టేబుల్స్

కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీలకు 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ఒ తెలిపారు. జెఎన్‌టియుకె సివిల్ బ్లాక్‌లో ప్రతిపాదించిన కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆర్ఒ పర్యవేక్షించారు. చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఏర్పాటు చేయాల్సిన టేబుల్స్, సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో సూపరింటెం డెంట్ ఇంజనీర్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఆర్ఒ చల్లన్న దొర, ఎఇ రమేష్ బాబు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న పిఠాపురం ఆర్ఒ

స్ట్రాంగ్ రూము వద్ద నిరంతర నిఘా

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గానికి చెందిన స్ట్రాంగ్ రూము వద్ద నిరంతరం నిఘా ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు ఆర్ఒ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన కాకినాడ జెఎన్‌టియుకెలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో భద్రపరిచిన ఇవిఎంల స్ట్రాంగ్ రూమును, నిఘా వ్యవస్థను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో గత 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగిందన్నారు. పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి జెఎన్‌టియుకెలో భద్రపర్చి నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద నిరంతర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూము ను నిరంతరం పరిశీలించే విధంగా సిసిటివి కెమెరాలు అన్ని వైపులా కనిపించేలా ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర, రాష్ట్ర బలగాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

CHANGE OF NAME

GADAM VVMU VINAY KARTHIK, S/o. Sri Durga Rama Prasad, D.No. 5-9, Old Ramalayam Veedhi, Vadapalem Village, Kothapeta Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P. I have changed my Name from **GADAM VEERA VENKATA MACHARA UMA VINAY KARTHIK** (Old Name) to **GADAM VVMU VINAY KARTHIK** (New Name). Hence after all my documents and correspondence will be continue with my New Name **GADAM VVMU VINAY KARTHIK** (New).

శిథిలావస్థకు చేరిన వంతెన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వంతెనపై వస్తున్న భారీ వాహనం

. కపిలేశ్వరపురం మండలం లంక గ్రామాల సమీపంలో ఉన్న బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరుకుంది. బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ వంతెన గతకాలం నుండి పాలకులు, అధికారులు శిథిలావస్థలో ఉన్న వంతెన నిర్మిస్తామని అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సంబంధిత అధికారులు ఇంతవరకు వంతెన నిర్మాణ పనులు చేపట్ట లేదు. కేదార్‌లంక, వీధి వారి లంక, నారాయణ లంక గ్రామస్థులు ప్రతి నిత్యం ఏ చిన్న పని కైనా కొత్త పేట, రావులపాలెం, అమలాపురం వంటి ప్రాంతాలకు వెళ్ళాలంటే ఈ వంతెనే ఆధారం. ఈ వంతెన కాస్తా కూలి పోతే తమ పరిస్థితి ఏంటని లంక గ్రామస్థులు ప్రశ్నిస్తు న్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులు దీనిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని లంక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గుత్తులవారిపాలెంలో బురదమయంగా రహదారి

రహదారులు బురదమయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో గురువారం కురిసిన చెదురు మదురు వర్షానికి గ్రామీణ రహదారులు బురదమయంగా మారాయి. పలుచోట్ల డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచి నిలిచిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికులు నడవడానికి ఇబ్బందులు పడ్డారు. తాళ్లరేవు పంచాయతీ గుత్తుల వారి పాలెం, తాళ్లరేవు మెయిన్ రోడ్డు, కోరంగి పంచాయతీ సీతారాంపురం గ్రామాల్లో డ్రెయినేజీలు లేక వర్షపు నీరు రోడ్డుపై నిలిచి బురదమయంగా మారాయి.

ఎంవిఐ పోస్టు భర్తీ చేయాలి

ప్రజాశక్తి - యానాం

మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తక్షణమే భర్తీ చేయాలని యానాం హ్యూమన్ ఫర్ సర్వీసెస్ ప్రతినిధులు ఇన్‌ఛార్జ్ పరిపాలనాధికారి డాక్టర్ శివసుబ్రహ్మణియన్‌కు వినతిపత్రం అందజేశారు. కొత్త లైసెన్సులు జారీ అవ్వడంలేదని, పాతవి రెన్యూవల్ కావడం లేదని, వాహనాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, అనేక ఇతర సమస్యలు ఎదురవుతున్నాయని, పర్మిట్లు తీసుకోకుండా వాహనాలు రాక పోకల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నదని గుత్తుల రామారావు, పెసల వెంకటేష్, కాదా పవన్ ప్రసాద్, లంక బంగారం వివరించారు.

పాస్‌పోర్టు పడిపోయినది

మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామానికి చెందిన దిగుమర్తి కృష్ణార్జునరావు, S/o. నారాయణరావుకు చెందిన పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్ **K8909659**, ది. 18-04-2024వ తేదీన ఆదుర్రు నుండి మామిడికుదురు రెవెన్యూవల్ చేసుకునేందుకు ఈ-సేవ దగ్గరకు వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

దిగుమర్తి కృష్ణార్జునరావు
S/o. నారాయణరావు, డోర్ నెం. 7-96,
ఆదుర్రు, మామిడికుదురు మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9398187849

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, మానేపల్లి గ్రామానికి చెందిన చిట్టూరి రవికుమార్ (తండ్రి: చిట్టూరి సత్యనారాయణ) యొక్క పాస్‌పోర్టు నెం. **E4367409**, ది. 20-2-2024వ తేదీన మానేపల్లి గ్రామంలో మా ఇంటి వద్ద నుండి జగ్గన్నపేట సెంటర్‌కు జిరాక్స్ తీయించడానికి వెళుతున్న సమయంలో మార్గ మధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చిట్టూరి రవికుమార్
S/o. సత్యనారాయణ
మానేపల్లి గ్రామం, పి.గన్నవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7032488748

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, సాంబమూర్తి నగర్, డోర్ నెం. 16-40-13రు కాపురస్తులు కేత (లేటు) కృష్ణమూర్తి గారి భార్య కేత లక్ష్మి గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నాయొక్క భర్త కేత (లేటు) కృష్ణమూర్తి గారి పేర్న గల ఆస్తికి సంబంధించిన అనగా ది. 16-3-1998 సం॥ తేదీన ఇంద్రపాలెం కాపురస్తులు చింతపల్లి ఉమామహేశ్వరి గారి ద్వారా కొనుగోలు చేసి క్రయ దస్తావేజు నెం. 1493/1998 ను ది. 8-5-2024వ తేదీన మా ఇంటి నుండి డైరీ ఫామ్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కేత లక్ష్మి, W/o. (లేటు) కృష్ణమూర్తి,
డోర్ నెం. 16-40-13, సాంబమూర్తి నగర్
కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా
సెల్: 8886836940

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామం, డోర్ నెం. 5-129రు కాపురస్తులు తానాల వెంకటరమణ గారి కుమారుడు తానాల కాశీవిశ్వనాథ్ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించిన అనగా ది. 23-8-2000 సం॥ తేదీన గుంటముక్కల త్రిమూర్తులు గారి భార్య రత్నం గారి వలన క్రియం పొందిన దస్తావేజు నెం. 5636/2000 (SRO, కాకినాడ) మరియు దారికి సంబంధించిన లింకు దస్తావేజు ది. 17-4-1989 తేదీన మేకా రాంబాబు గారి భార్య పద్మావతి గారి పేర్న గల దస్తావేజు నెం. 1850/1989 (SRO, కాకినాడ)లను ది. 2-5-2024వ తేదీన మా ఇంటి నుండి రామేశ్వరం సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ నిమిత్తం తీసుకొని వెళ్ళుచుండగా సదరు దస్తావేజులు పోయినవి. ఎంత వెతికినను దస్తావేజులు దొరికియుండలేదు. కావున ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

తానాల కాశీ విశ్వనాథ్
S/o. వెంకటరమణ, డోర్ నెం. 5-129
రామేశ్వరం గ్రామం, పెదపూడి మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9912403396

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
AACF No. 63 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...Disputant
AND
K.S.V.Satyanarayana and Others

Opponent-2: Tikka Thrimurthulu, S/o. T.Dharma Rao, Hindu, 48 years, Prop: M/s. Sri Venkateswara Traders, Coconut Business, Bhupayya Agraharam, Amalapuram, R/o. D.No. 4-1-30/E, Challavari Street, Amalapuram, Dr. B.R.A Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పుటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ. 9,35,026/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. 2వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 11-06-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 11-06-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order of
Deputy Registrar of Chits
Amalapuram District Registrar Office
Date:16-04-2024 Kakinada

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
AACF No. 65 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...Disputant
AND
A.A.Kesava Rao and Others

Opponent-1: Addala Adiguru Kesava Rao, S/o. A.Satyanarayana, Hindu, 40 years, Prop: M/s. Sri Siva Ome Durga Enterprises, S.Yanam, Uppalaguptem Mandal, Dr. B.R.A. Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పుటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ. 61,226/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. మొదటి అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 11-06-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 11-06-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order of
Deputy Registrar of Chits
Amalapuram District Registrar Office
Date:16-04-2024 Kakinada

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
AACF No. 106 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), Amalapuram Branch, Represented by its Foreman/ Branch Manager ...Disputant
AND
V.Manikanta and Others

Opponent-1: Vijjina Manikanta, S/o. V.Brahmaji Rao, Hindu, 30 years, Coconut Business & Aqua Culture, R/o. D.No. 7-18, Vijjinavari Street, Komaragiripatnam, Allavaram Mandal, Dr. B.R.A.Konaseema District.

Opponent-4: Gundumogula Bala Raju, S/o. G.Satyanarayana, Hindu, 26 years, Civil Works Contractor, R/o. D.No. 10-2-105, Gandu Street, Amalapuram, Dr. B.R.A. Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్పుటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ. 3,76,983/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. మొదటి మరియు 4వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 11-06-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు అనగా **ది. 11-06-2024వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

By Order of
Deputy Registrar of Chits
Amalapuram District Registrar Office
Date:16-04-2024 Kakinada

లక్ష్యంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

విద్యార్థినిని సత్కరిస్తున్న నామన

సివిల్స్ లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు సూచించారు. ఎపిఆర్‌జెసిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన మామిడికుదురుకు చెందిన లిఖితపూడి హరిసత్య రామ్మోహన్‌ను గురువారం శాలువా కప్పి సత్కరించారు. నామన ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా సివిల్స్ లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కారుపల్లి కళ్యాణ బాబు, ఇంటి గణపతి, ఈలి శ్రీనివాసరావు, వాసంశెట్టి శంకర్రావు, చుట్ట గుల్ల కిశోర్ పాల్గొన్నారు.

కొంప ముంచిన అకాల వర్షం

ప్రజాశక్తి - సామర్లకోట

రోడ్డుపక్కన బరకాలతో భద్రపర్చుకున్న ధాన్యం

అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన నష్టపోవాల్సి రావడంతో గుండె ఆగినంత పని అవుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్ప పీడనం ప్రభావంతో గత రాత్రి నుంచి కురుస్తున్న సామర్లకోట మండలంలో సుమారు 3 వందలకు పైగా ఎకరాల్లో కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దవుతుండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులకు సంచులు అందించే విషయంలో నిర్లక్ష్య ధోరణిని అవలంబించడం వలన నష్టపోవాల్సి వస్తుందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. సామర్లకోట పట్టణ పరిధిలో సుమారు అయిదు వందలకు పైబడి ఎకరాల్లో వరిసాగు జరగగా ఇప్పటివరకు 200 ఎకరాల్లో దాన్యాన్ని రైతులు విక్రయించుకోవడం జరిగిందని సామర్లకోటకు చెందిన రైతు కోడూరి సూరిబాబు చెబుతున్నారు. కాగా సుమారు 300 ఎకరాల్లో ధాన్యం కళ్లాల్లో ఉండగా అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఆ ధాన్యం తడిసి ముద్ద అవుతుందన్నారు. నాలుగు రోజుల క్రితమే కళ్ళాల్లో ఉన్న దాన్యం ధాన్యం పూర్తిగా ఆరిపోగా దానిని మిల్లులకు తరలించేందుకు తమకు సంచులు అందించే విషయంలో భరోసా కేంద్ర సిబ్బంది ఏవిధంగానూ సహకరించలేదన్నారు. తమ ధాన్యం రాశులు ప్రస్తుత వర్షాలకు తడిసిపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా ఈ ఏడాది ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధరగా రూ. 1547 ప్రకటించాగా మిల్లర్ల నుంచి ఇన్సెంటిటివ్ గా మరో రూ. 80లు బస్తాకు అందిస్తుండగా రూ. 16 వందలు చిల్లర బస్తాకు అందుతుందన్నారు. అయితే ఈ విధంగా వర్షాలకు తడిసిన దాన్యం మిల్లులకు తీసుకెళ్లితే తడిసిన దాన్యం షాకుతో మిల్లర్లు బస్తాకు రూ. 100 చొప్పున కోత పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంచుల కొరత కారణంగా మండల వ్యవసాయ అధికారులకు విన్నవిస్తే కొంతమేరకు మాత్రమే సంచులు అందిస్తున్నారన్నారు. అవికూడా పూర్తిగా పాడైన సంచులు కావడంతో తమ దాన్యం మిల్లులకు చేరేసరికి బస్తాకు 20 కిలోలు చొప్పున రోడ్డుపాలై తాము నష్టపోవాల్సి వస్తుందన్నారు. అయితే ప్రధానంగా వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలు ముందుగా చేసినా ఆరిన తమ దాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది సమయానికి సంచులు అందించక పోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షలకు తాము నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంచుల విషయంలో అధికారులు ఫలానా అధికారిని అడగండి అంటూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ తప్పించుకునే ధోరణిని అనుసరిస్తే తాము ఏమి చెయ్యలేని పరిస్థితుల్లో దాన్యాన్ని కాపాడుకోలేక నిరాధారంగా మిగిలి పోతున్నట్టు వారు చెబుతున్నారు. వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఆలోచించి నష్టపోతున్న రైతుల విషయంలో తగిన చర్యలు తీసుకుని నష్టాల భారీనుంచి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ జిల్లా, కాకినాడ, జయేంద్ర నగర్, డో.నెం.14-16/4రు కాపురస్తులు శ్రీ మెర్ల వెంకట నారాయణ మూర్తి గారి కుమారుడు వీరవెంకట సుబ్బారావు గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖాల ఆస్తి మరికొంత ఆస్తి బేతిన నారాయణ గారి కుమారుడు శ్రీరామ చంద్రమూర్తి వారి సోదరులతో ది.03-10-1983 సం॥రం తేదీ నాటి వాటాల జాబితా రీత్యా పంపకంలో పొంది యున్నారు. తదాది నుండి వారు స్వాధీన హక్కు భుక్తము పొంది, పన్నులు చెల్లించుకుంటూ వారి కుటుంబ సభ్యులతో ది.21-12-2020 తేదీ గల రిజిష్టరు పారీకత్తు దస్తావేజు రీత్యా వారి కుమార్తెలతో పంచుకోగా వారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తి వారి వాటాకు రాబడి, వారు స్వాధీన హక్కు భుక్తము పొంది, పన్నులు చెల్లించుకుంటూ సదరు ఆస్తిని అమ్మజూపగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒక ఒప్పందము కుదుర్చుకొనియున్నారు.

కావున సదరు ఆస్థిపై ఎటువంటి క్లయిములు, తగాదాలు ఏమైనా ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన 10 రోజులలోగా ఈ దిగువ అడ్రసుకు లిఖిత పూర్వకముగా తెలియజేయ వలెను. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు సబ్-రిజిస్ట్రారులో చేరిన నందమూరు పంచాయితీ, గ్రామంలో జిరాయితీ మెర్క సర్వే నెం.123/5రులో పూరా య.1.54 సెంటు తూర్పులో దక్షిణంవైపు య.0.38 సెంట్లులో తూర్పు వైపు య.0.18 సెంట్లు భూమికి హద్దులు:

తూర్పు: కొవ్వూరు రోడ్డు, **పడమర:** బేతిన సూర్యనారాయణ గారి భూమి, **దక్షిణం:** పుంత, **ఉత్తరం:** బేతిన సూర్యనారాయణ గారి భూమి.

సదరు హద్దుల మధ్యస్తమైన య.0.18 సెంట్లు భూమి యావత్తు యూజిమెంటు హక్కులు అందలి సర్వం సహా.

S.రాధాకృష్ణ, అడ్వకేట్
కాకినాడ డో.నెం.66-10-29/4, ఎస్.అచ్చుతాపురం
తేది: 16-05-2024 కాకినాడ, సెల్: 9440715262